
ధర్మాసుపత్రి
సత్యం

"బాబూ! నా బిడ్డని రక్షించండి" కాళ్ళమీద పడింది గుండెల విసేలా ఏడుస్తూ నెలరోజుల పచ్చి బాలింత మాలచ్చి, చావు బతుకుల సరిహద్దుల్లో కొట్టుమిట్టాడుతోంది పొత్తిళ్ళలోని నెత్తురు గుడ్డు.

"ఛీ! ఛీ! వెధవగోల. కడుపు చేయించుకునేటప్పుడు లేని ఏడుపు యిప్పుడెందుకు? చస్తే అవతలపారేయ్, మళ్ళీ కడుపు చేయించుకుందుగాని.' విదిలించి కొట్టాడు యింకో నెలరోజుల్లో ఆరోబిడ్డకు తండ్రి కాబోతున్న చిల్డ్రన్ స్పెషలిస్ట్ డాక్టరు ధర్మారావ్. చింతనిప్పుల్లాంటి డాక్టర్ కళ్ళను చూసి భయంలో ముడుచుకుపోయింది మాలచ్చి.

రాత్రినుంచి మనస్సంతా చీకాగ్గా వుంది డాక్టర్ ధర్మారావుకి. రాత్రి జరిగిన సంఘటనలు కడుపులో దేవుతున్నాయి. మొత్తం నాలుగొందలు లాస్. ఎల్లా మేకప్ చెయ్యాలి? ఆలోచనలతో బుర్ర వేడెక్కిపోతోంది. పాకెట్ లోంచి వందరూపాయలు కొట్టేసింది ఎలిజబెత్. బ్లడీబిచ్! ఎంత తాగితే మాత్రం తెలియదనుకుందా? దాని రేటు పాతికరూపాయలు. అంటే నాలుగు రాత్రుళ్లు. ఈసారి పోయినప్పుడు దాని అంతు కనుక్కోవాలి ముండ! క్వీన్ ఆఫ్ క్వీన్స్ హాఫ్ బాటిల్ నీట్ కొట్టేసింది.

"సార్! పేషెంట్స్‌ని పిలవమన్నారా?" ముసిముసి నవ్వులు నవ్వుతోంది నర్సు వాణి. పసిగట్టేసినట్టుంది గుడిసేటిముండ. రోజు రోజుకీ ఊరిపోతోందిది. ఎందరితో కులుకుతోందో? దీన్ని పిలిపించుకున్నా పోయేది రాత్రి చౌకలో పోయేది. తెల్లతోలని ఎగబడితే రోగం కుదిర్చింది ఎలిజబెత్.

"సార్!"

"యస్. రమ్మను."

నాలుగేళ్ళపిల్ల. చీమిడి ముక్కు. బాన పొట్ట చూడగానే తెలుస్తోంది లివర్.

బరబరా బరికేశాడు ప్రిస్క్రిప్షన్ స్లిప్ మీద.

"దొరా! బిడ్డని సూత్తారా?" వుండబట్టలేక అడిగింది లివర్ పిల్ల తల్లి.

"ఛీ! బయటకు పో! ముండ" కసురుకుంది రోజురోజుకీ వూరిపోతున్న నర్సమ్మ.

సిగరెట్ మీద సిగరెట్ తగలేస్తున్నాడు ధర్మారావు. తల దిమ్మెక్కిపోతోంది. రాత్రి రమ్మీలో రెండొందలపైగా లాస్. ట్వంటీ ఫార్టీ ఆడుండవల్సింది కాదు. అయిదు జోకర్లు పడ్డప్పుడు డైమండ్ సెవెన్ డిస్కార్డు చేసుండవల్సింది కాదు ఆ ఒక్క మిస్టేక్ వల్ల ఫుల్ కౌంట్ ఇవ్వడమే కాకుండా

వచ్చే ఓ బ్యాంక్ కూడా పోగొట్టుకున్నాడు. అయినా నాలుగు పెగ్గులకు మించి ఎప్పుడూ తీసుకోగూడదు. సరీ కంట్రోల్ పోతోందీమధ్య తనకు.

ఎదురుగా స్టూల్ మీద ఆరేళ్ళ గజ్జిపిల్ల, ఒళ్ళంతా అట్టగట్టినట్టినట్టుంది, చీము కారుతోంది, గుక్కపట్టేడుస్తోంది.

"నోర్ముయ్!" గట్టిగా కసురుకున్నాడు ధర్మారావు. ఏడుపెక్కువైంది. తిట్టుకుంటూ చేతకొచ్చిన మందులపేర్లేవో రాసి విసిరికొట్టాడు గజ్జిపిల్లని తీసుకొచ్చిన ముసలమ్మమీద.

"రండి రండి, లేటుగా వచ్చారేం?" సాదరంగా ఆహ్వానించాడు అప్పుడే వచ్చిన ఖాదీసిల్కులాల్చీ ఆసామిని. లాల్చీ పెద్దమనిషితో టెర్లిన్‌షర్టేసుకున్న ఆరేళ్ళ కుర్రాడున్నాడు. చూడ్డానికి దుక్కలా వున్నాడు. కాని పాపం అజీర్తిరోగం పట్టుకుంది యీ లేతవయస్సులోనే. నిన్ననే యింటిదగ్గర ధర్మారావు దర్శనం చేసుకుని 40 రూపాయలు చేతిలోపెట్టి యీ గౌరవాన్ని కొనుక్కున్నాడు ఆ అజీర్తిరోగం అబ్బాయి నాన్న.


"దారిలో కారు కాస్త ట్రబులిచ్చింది" అంటూ కుర్చీలో కూర్చున్నాడు ఫియట్ కారున్న ఆ పెద్దమనిషి, బిక్కమొహాలేసుకుని చూస్తున్నారు క్యూలో గంటసేపట్నుంచి నిలబడున్న డబ్బిచ్చుకోలేని దౌర్భాగ్యులు.

నిన్న యితని ఫియట్ కారుని చూసినప్పట్నుంచీ ఒకటే గొడవ రాజ్యలక్ష్మి తమ తొక్కు హెరాల్డ్ అమ్మేసి ఫియట్ కొనమని. పొట్టి మనిషి కూడా కాదు ఏ చీకూ చింతా లేకుండా వుండాలి. నిండు నెలలతోవున్న యిల్లాలు కోరిన కారుని కొనలేని అసమర్థుడౌతాను. ఫియట్‌లో తిరగాలని తనకు మాత్రం లేదా! కాని అంత డబ్బెక్కడిది? పెద్ద పిల్ల పెళ్ళితోనే బ్యాంక్ బాలెన్సంతా కడిగేసుక్కూర్చున్నాడు ఎబార్షన్ చేయించుకున్న పిల్లని విగడ చేసేసరికి తల ప్రాణంతోక్కొచ్చింది. మార్కెట్ రేటుకన్న కాస్త ఎక్కువ పెట్టే కొనాల్సొచ్చింది దానికి మొగుణ్ణి. యీ సంవత్సరంలోగా ఎట్లాగైనా ఫియట్ కొనితీరాలి. ఏదోరకంగా డబ్బు కూడబెట్టాలి. కాని రాత్రి నాలుగొందలు లాస్. తలచుకుంటే గుండె గుబేల్ మంటోంది. రేపెట్లాగయినా యీ లాస్ మేకప్ చెయ్యాలి కంట్రోల్‌గా ఆడి సేఫ్ కాదే ఎన్ని జోకర్లున్నా ఆడగూడదు.

పదిహేను నిముషాలు ఎంతో శ్రద్ధగా ఎగ్జామిన్ చేసినట్టు నటించిన తర్వాత.

హాస్పిటల్లో ఎడ్మిట్ చెయ్యాలండి అన్నీ నే జూసుకుంటాను."

"సారీ డాక్టర్‌గారూ, ధర్మాసుపత్రి వాతావరణం మా బాబుకి పడదు. కావాలంటే రోజూ హాస్పిటల్‌కి తీసుకొస్తాను."




"సరే మీ యిష్టం, రోజుకి మూడు చొప్పున యీ బిళ్ళలు వాడండి." అంటూ తన డ్రాయరు సొరుగులోని శాంపుల్ మెడిసన్ ఒకటి తీసిచ్చాడు. అవసరమైనవీ, అనవసరమైనవీ ఖద్దమైన టెస్టులన్నీ చేయించమని రాసిచ్చాడు.

ఎదురుగా మూడేళ్ళ పాప. గుమ్మడికాయంత తలతో. తోటకూర కాడల్లాంటి కాళ్లూ చేతులూ. చాలా వికృతంగా భయంగా వుంది. పాప నెత్తుకున్న తల్లి చాలా నాజూగ్గా అందంగా వుంది. తొలగినపమిట లోంచి కనబడే ఆమె అందాల పొంగుని రెప్పవెయ్యకుండా చూస్తున్నాడు ధర్మారావు దాన్ని గమనించిన నళిని కొరకొరా చూసింది ఆ నాజూకైన అమ్మాయి అందం వంక.

ఉప్పెనలా వచ్చిపడింది మా లచ్చి. "డాట్టరుబాబూ! సచ్చి నీ కడుపు నదతా, నా తొలిసూలి పంటని కాపాడు దొరా!"

"ఏయ్! బుద్ధి లేదూ నీకు. ఏమిటా దూకుడు? మూడ్రోజులున్నది ఒకటే పీడ." అవతలకు నెట్టింది నర్సు.

"దొరా! దవాసుపత్రదని మూడు కోసులు నడిసొచ్చా పసిగుడ్డుతో."

"నీ తాతగాడి ఆసుపత్రేమీ లేదూ? బెడ్ ఖాళీ లేదని ఎన్నిసార్లు చెప్పాలి? ఫో బయటికి డర్టీస్మెల్ నువ్వూనూ"

"మంచం కాళ లాకపోతే పంచన పడుంటా, దయతల్చుదొరా:"

"గెటవుట్!" ఫైరయ్యి పోయాడు

మంచి మూడ్ పాడైనందుకు ధర్మారావు.

రెక్కపట్టుకుని బయటకు గెంటింది మాలచ్చిని నళిని. కోరచూపులతో సైగజేసి నాజూకమ్మాయి పమిట సర్దుకునేలాజేసింది విసుప్పాయింపైన ధర్మారావు మండి పడ్డాడు.

"నర్స్. ఏమిటిది చేపలదు కాణంలా? అందర్నీ లోపలి కెందుకు రానిచ్చావ్? ఒక్కొక్క పేషెంటునే పంపించు."

"పేరేమిటి? వయస్సెంత?" చిరునవ్వుతో అడిగాడు ధర్మారావు ఆమె పమిట మళ్లీ జారుతుందేమోనని ఆశగా అటుజూస్తూ. బిత్తరపోయిండి బిడ్డ నెత్తు కున్న తల్లి.

"మాటలొచ్చా పాపకు?"

"రావండి. అసలు తెలివి తేటలే లేవు."

"ఆహారం తీసుకుంటుందా?"

"మామూలుగానే తింటుందండి. కాని తల మాత్రమే పెరుగుతోంది."

"రేపు ఎనిమిదింటికి యింటికి తీసుకురా, అక్కడ చూస్తాను. వస్తావా?" చూశాడు.

"వస్తానండి" నీరసపడిపోయింది యింటికి రమ్మన్నమాటకు అర్థం తెల్సిన ఆ యిల్లాలు.

ఒకళ్ళతర్వాత ఒకళ్లు పసిపిల్లలు చిన్న వయస్సులోనే పెద్దరోగాలు, ఏదో ఒకటి చీటీమీద రాసిస్తున్నాడు ధర్మాసుపత్రి డాక్టరు ధర్మారావు. ఈసారి తనకు తప్పనిసరిగా మగబిడ్డే పుడతాడు. ఆ ఆశతోనే అయిదుగురు ఆడబిడ్డల తండ్రయికూడా రాజ్యలక్ష్మిని ఆరో కాన్పుకి సిద్ధం చేశాడు. పుట్టబోయే మగబిడ్డకోసం వెట్ పార్టీ అడుగుతున్నారు ఫ్రండ్సందరూ. తప్పేట్టు లేదు. ఓరోజు క్వాలిటీలో ఎరేంజ్ చెయ్యాలి. కనీసం మూడొందలన్నా వాదులుంది. రాజ్యలక్ష్మి ఒంట్లో ఎట్లా వుందో? మనిషి నీర్సంగా వుంది. తల్లి బలహీనంగా వుంటే పుట్టేబిడ్డకూడా చుప్పలంగా వుంటాడు. పళ్ళరసం తీసుకుందో లేదో?

పుట్టబోయే మగబిడ్డకోసం కలలు గంటున్న డాక్టర్ ధర్మారావుకి పెళ్ళాం పళ్ళరసం విషయం గుర్తుకొచ్చేసరికి వెంటనే యింటికిపోయి చూడాలన్పించింది, చకచకా పదినిముషాల్లో పదిహేనుమంది పేషెంట్స్ని చూశాడు.

నర్స్! అర్జంటుగా బయటకెళుతున్నా. ఈ పూట వార్డుకి డాక్టర్ రమేష్ని వెళ్ళమని చెప్పు" ఆదరాబాదరా బయలుదేరాడు ధర్మారావు.

బయటకు రాగానే శోకాలెడుతూ ఎదురైంది మాలచ్చి.

"దొరా! నా బిడ్డ గురకేశతన్నడు దక్కేట్టులేదు. పేణం పోసి పున్నెం గట్టుకో."

"అడ్డందవ్వకో, అర్జంటుగా వెళ్లాలి" విసురుగా వెళ్ళి కారు స్టార్టు చేశాడు. డొక్కు హెరాల్డ్ రొదలో మాలచ్చిరోదన కలిసిపోయింది.

చలిజ్వరంతో గడగడ వణికిపోతోంది మాలచ్చి మూడ్రోజుల్నుంచి పడిగాపులు కాస్తోంది గడ్డకట్టించే చలిలో. ప్రాణాపాయంలో వున్న తన పసిగుడ్డుని హాస్పిటల్‌లో జేర్పించుదామని పట్నం వచ్చింది. ఖాళీలేదని కసిరిగొడుతున్నాడు ధర్మాసుపత్రి డాక్టరు ధర్మారావు. మా సూళ్ళ తరుణం కావడం మూలాన మాలచ్చి మొగుడు వెంకడ్ని వూరుకదలడానికి వీల్లేదన్నాడు భూకామందు. మొండికేసి ఒంటరిగా వచ్చింది మాలచ్చి. ఆసుపత్రిలో బెడ్‌కోసం ఆమెమాదిరిగానే చెట్లకింద పడుంటున్న దౌర్భాగ్యుల్లోని ధర్మాత్ములెవ్వరో యింత ముద్దపడేస్తున్నారు యీ మూడ్రోజుల్నుంచి.

మర్నాడు మామూలుగా హాస్పిటల్‌కి వచ్చిన డాక్టర్ ధర్మారావుకి కనబడ్డ దృశ్యం యిది. హాస్పిటల్ ఎదురుగా మాంసపుముద్దలు కొంచెం యివతలగా చెట్టుకింద బిగుసుకుపోయిన మాలచ్చి శవం.

ఎవ్వరో అనుకుంటున్నారు పసిగుడ్డుని కుక్క చీల్చుకుతిందని.

ధర్మాసుపత్రిముందలి యీ భీభత్స దృశ్యాన్ని చూసి రాతిగుండెగల ధర్మారావు కూడా వణికిపోయాడు.


# శ్రీ బాలాజీ వైద్యశాల

డా॥ పి. కుమారస్వామి దేవర

ట్రావెలర్స్ బంగళారోడ్. ఫోన్: 5 5 1. తెనాలి (ఎ. పి)

బ్రాంచి: 9-D. శివాజీ స్ట్రీట్. మద్రాసు-17

## దీర్ఘ రోగములకు ఉత్తమ సిద్ధ వైద్యము



హస్తప్రయోగం, అంగము చిన్నదగుట సంభోగకాలమందు అకస్మాత్తుగా కృశించుట. శుక్ల నష్టము, నపుంసకత్వము, (ఒక డోస్‌తో ఎన్నడూ కనివిని ఎరుగనంత వీర్య స్తంభనకల్గి హాయినిచ్చును అసంతృప్తి చెందు స్త్రీ, పురుషులు వాడతగినది. (స్వస్థులు) ఉబ్బసము, (దమ్ము) బోదకాళ్ళు, కుష్టు. బొల్లి చర్మవ్యాధులు కడుపులో నొప్పి, చెవుడు. పోస్టుద్వారా గ్యారంటీ చికిత్స చేయబడును.